విశాలాంధ్ర విశాఖపట్నం
శుక్రవారం 2, జనవరి 2026

నగర శివార్లలో చలి పంజా

- గజగజ వణుకుతున్న విశాఖ
- ఉదయం 8 గంటల వరకు వీడని పొగమంచు తెరలు



విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాఖ నగరంలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా నగర శివార్లలోని మధురవాడ, పెందుర్తి, ఆనందపురం, భీమిలి, అడవివరం, సింహాచలం, బీచ్ రోడ్డు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచే చలి గాలులు మొదలవుతుండటంతో జనం బయటకు రావడానికి జంకుతున్నారు. రాత్రి వేళల్లో తీవ్రత మరింత పెరుగు తుండటంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. మరోవైపు, తెల్లవారు జాము నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కురుస్తోంది. రహదారులపై మంచు దుప్పటి పరుచుకోవడంతో అటు ప్రకృతి ప్రేమికులకు కనువిందుగా ఉన్నా, వాహనదారులు మాత్రం ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు.

కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం జిల్లాకు అన్ని రంగాల్లో పురోగతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు. బాధ్యతా యుత పాలన, పారదర్శకత, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వేడుకలలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలను ముగించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ను పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు, సంజీవని నిధికి చెక్కులు అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వీఎంఆర్డీఏ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్రలో న్యూయర్ వేడుకలు

విశాలాంధ్ర - కొమ్మాది: విశాలాంధ్ర విశాఖ ఎడిషన్ మారికవలస కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో రిపోర్టర్లు, ఆఫీసు సిబ్బంది సబ్ ఎడిటర్లు న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. రానున్న రోజుల్లో విశాలాంధ్ర మరింత విస్తరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. 2026 విశాలాంధ్ర వాడవాడలా ప్రజలకు చేరువ అయి ప్రజా సమస్యలపై అనునిత్యం అక్షర పోరాటం చేసేలా అందరూ పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, బ్యూరో వి.రామకృష్ణ, రిపోర్టర్లు బి.కృష్ణారావు, టి.సంతోష్ కుమార్, వి.సునీల్ కుమార్, రౌతు నాగరాజు, సూర్య నారాయణ రాజు, సబ్ ఎడిటర్లు టి.శివప్రసాద్, ఆర్.వి.సంధ్య, ఎల్.సత్యం, విజయ, సర్క్యులేషన్ మేనేజర్ యు.గంగాధర్, ఆఫీస్ అసిస్టెంట్ రమా తదితరులు పాల్గొన్నారు.

చేనేత, హస్తకళల విశేష స్పందన

ఈనెల 18 వరకు కొనసాగింపు

విశాలాంధ్ర - గాజువాక: ఉక్కునగరం డా.బి.ఆర్ అంబేద్కర్ కళా క్షేత్రంలో చేనేత, హస్త కళా కార్మిక సంఘం నిర్వహిస్తున్న చేనేత, హస్త కళా ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోంది. ఈ ప్రదర్శన ఈ నెల 18 వరకు కొనసాగుతుందని ప్రదర్శన నిర్వాహకులు హరీష్ తెలిపారు. చేనేత, హస్తకళలకు సంబంధించిన అన్ని వస్తువులను ఒకే చోట నిర్వహి స్తున్నామని తెలిపారు. ఉక్కు నగరవాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హరీష్ కోరారు.

ప్రాంగణ నియామకాల్లో జీవీపీ విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: గాయత్రీ విద్యా పరిషత్‌లో నిర్వహించిన ప్రాంగణ నియామకాల కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు సంస్థ యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్‌లో టాటా ఎలక్ట్రానిక్స్, బెంగళూరు, ఫ్లెక్మానిక్స్, చెన్నై, మదర్సన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై అనే మూడు బహుళజాతి కంపెనీలు

పాల్గొని మొత్తం 220 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ ప్లేస్మెంట్ టాక్‌లో కంపెనీల హెచార్ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపిటెన్సీస్ అసోసియేట్ డైరెక్టర్ వై.రామ్మోహనరావు మాట్లాడుతూ టాటా ఎలక్ట్రానిక్స్ బెంగళూరులో ఐఫోన్ అసెంబ్లీ యు నిర్వహిస్తోందని, అక్కడ ముఖ్యంగా మహిళా అభ్య ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు పిఎఫ్ వసతి సదుపాయం, ఇతర అలవెన్సులు జీతంతో పాటు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జీవీపీ వైస్ ప్రెసిడెంట్ డి.దక్షిణామూర్తి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య పి.రాజగణపతి, గాయత్రి విద్యా పరిషత్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.ఎస్ బోస్, ప్లేస్మెంట్ అధికారి ఆచార్య సరిత, యూజీ డైరెక్టర్ డి.గిరిధర్ పాల్గొన్నారు.

సీపీఐ, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో న్యూయర్ వేడుకలు

విశాలాంధ్ర - తగరపువలస: తగరపువలస జి.ఆర్ భవన్‌లో భీమిలి ఏరియా సీపీఐ, ఏఐటీయూసీ కార్యదర్శుల ఆధ్వర్యంలో న్యూయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2026 సంవత్సరం ప్రజల్లో, కార్మిక జీవితాల్లో మంచి వెలుగులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి మారా అప్పలరాజు, నువ్వుల ఆదినారాయణ, మాఊరి వీర్రాజు, లక్ష్మణరావు, సన్యాసిరావు, గోవిందరావు, అప్పారావు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

రాజముద్రతో వ్యవసాయ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: రాజముద్రతో వ్యవసాయ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్టు తహశీల్దార్ ఎస్.శ్రీనుబాబు తెలిపారు. సచివాలయం పరిధిలో గ్రామసభలు నిర్వహించి రైతులకు పంపిణీ చేస్తామన్నారు. మండలంలో జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామ పంచాయతీ సచివాలయాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని వ్యవసాయదారులు, అర్హులు వేలిముద్రలతో పాస్ పుస్తకాలు రైతులకు అందజేస్తామన్నారు. సంబంధిత సచివాలయ పంచాయతీలకు అధికారుల ద్వారా సమాచారం అందించామని తెలిపారు.

వీఎంఆర్‌డీఏ బదిలీలపై లుకలుకలు

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్‌డీఏలో జరిగిన బదిలీలపై లుకలుకలు మొదలయ్యాయి. ఆరుగురు ఏఓలు, 11 మంది సీనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక వర్క్ ఇన్‌స్పెక్టర్, 24 మంది డీటీపీ ఆపరేటర్లను బదిలీ చేశారు. బదిలీలను ఒక ప్రామాణికత లేకుండా చేశారని విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూలో ఇటీవల పలు వివాదాలు చోటుచేసుకున్నాయి. కైలాసగిరి వ్యవహారంలో కార్యదర్శి, ఆర్ఐలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో రాజకీయ కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నా నిర్లక్ష్యంవహించడంతో ఒక ఆర్ఐని సస్పెండ్ చేశారు. కైలాసగిరి వ్యవహారంలో ఏఓపై చర్య తీసుకోలేదని కొందరు ప్రచారం చేశారు. ప్రతిసారీ బదిలీలు జరిగినప్పుడు విభాగాధిపతులను సంప్రదించేవారు. అలా చేస్తే కొందరిని కొనసాగించాలంటూ వారి నుంచి ఒత్తిళ్లు వస్తాయన్న ఆలోచనతో మంచి ఉద్దేశంతోనే వారిని సంప్రదించకుండా బదిలీలు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో ఏడుగురు డీటీపీ ఆపరేటర్లను ఒకేసారి బదిలీచేశారు. ఈ విభాగంలో టెండర్లను అప్‌లోడ్ చేయడం వంటి అనుభవం కీలకం. ఒకేసారి ఎనిమిది మందిని బదిలీచేస్తే కొంచెం ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. రెవెన్యూ విభాగంలో ఏఓతో సహ ఇద్దరు ఆర్ఐలు, ఆ విభాగంలో కొనసాగుతున్న టెక్నికల్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌ని బదిలీచేశారు. ఒకే స్థానంలో ఎక్కువ కాలం ఉన్నవారిని బదిలీ చేయడంతోపాటు ఇటీవల బదిలీపై వచ్చినవారిని కూడా బదిలీచేశారని చెబుతున్నారు. కార్యదర్శి, చీఫ్ అర్బన్ ప్లానర్‌ల వద్ద సీసీలుగా ఉన్న ఇద్దరినీ బదిలీచేశారు. ఈ బదిలీల గురించి కార్యదర్శికి తెలియదన్న ప్రచారం జరుగుతోంది.

విశాఖ రేంజ్ ఐజీగా గోపినాథ్ జట్టి

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: విశాఖ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా సేవలందిస్తున్న గోపినాథ్ జట్టి పదోన్నతి పొందారు. గురువారం ఆయన ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నూతన బాధ్యతలను స్వీకరించారు.

బెహరాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావును ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బెహరా నగరంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణను, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులను కలిసి న్యూయర్ విషెష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి

శ్రీనివాసరావు, గేదెల మురలీకృష్ణ, కర్రి అప్పలస్వామి, కంపర కోటేశ్వరరావు, ధవళ గోపాల్, దేరేడ్ల సత్యనారాయణ రెడ్డి, గొంతిన నాగరాజు, బెహరా సత్యనారాయణ, ఊటపల్లి గోవిందు, గొడ్డు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, అక్కిరెడ్డి నాగరాజు, గొంతెన శ్రీను, షేక్ వల్లి, బురెడ్డి గోపి, నాగూర్, ప్రకాష్, కనకరాజు, అప్పలరాజు, బండారు శ్రీను, గోల్కొండ శ్రీను, ధవళ మోహన్, జగదీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువ సమ్మేళనంలో అంబరాన్ని తాకిన సంబరం

విశాలాంధ్ర - మధురవాడ: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనంలో గురువారం యువత సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహం అంబరాన్ని తాకింది. ఝార్ఖండ్, ఛత్తీస్‌గడ్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత ఈ కార్యక్రమంలో పోటాపోటీగా తమ సంప్రదాయ వేషధారణతో సాంస్కృతిక ప్రదర్శనలను ఇచ్చారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణతో, ఉత్సాహభరితమైన నృత్యాలతో విద్యార్థులు తమ గిరిజన సంస్కృతి మూలాలను చాటి చెప్పారు. పంటలు చేతికి వచ్చే సమయంలో పాడుకునే సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు వివాహ కార్యక్రమాలలో చేసే పెళ్ళి సందడి పాటలు, ప్రకృతిని ఆరాధిస్తు స్త్రీ, పురుషులు కలిసి చేసే వన మహోత్సవాలను వేదికపై ప్రదర్శస్తూ వాటి ప్రాధాన్యతను వివరించిన తీరు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మైభారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) విశాఖపట్నం ఉప డైరక్టర్ జి.మహేశ్వరరావు, సీనియర్ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

విశాఖలో పోలీసుల 'నాఖా బంధి'

2,700కు పైగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: కొత్త ఏడాది వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ డా. శంఖ్రబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డిసెంబర్ 31 రాత్రి నగరం అంతటా ముమ్మర వాహన తనిఖీలు (నాఖా బంధి) నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి, మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌ను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు రంగంలోకి దిగారు.నగరంలోని 83 ముఖ్య కూడళ్లలో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో పోలీసులు భారీగా కేసులు నమోదు చేశారు. మొత్తం తనిఖీ చేసిన వాహనాలు: 2,721, డ్రంక్ అండ్ డ్రైవ్: 257 కేసులు,బహిరంగ మద్యపానం: 99 కేసులు,హెల్మెట్ లేని ప్రయాణం: 506 కేసులు,ట్రిపుల్ రైడింగ్: 34 కేసులు,ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన 644 కేసులుగా నమోదయ్యాయి. రెండు వాహనాలను సీజ్ చేశారు. నగర ప్రజల భద్రత కోసం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలు సంయుక్తంగా ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కొమ్మాది: విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మధురవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన విశాలాంధ్ర దినపత్రిక సామాజిక అంశాలపై విలువైన కథనాలను ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పత్రిక మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ పంచకర్ల సందీప్, మధురవాడ జోనల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, చిక్కాల విజయబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, నొడగల అప్పారావు, 5,6,7,8 వార్డుల అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, గరే గురునాథ్,

కానూరు అచ్యుతరావు, వార్డు కార్యదర్శి నొడగల జానకిరామ్, బీసీ డైరెక్టర్లు మామిడి దుర్గారావు, నాగోతి సూర్యప్రకాష్, పత్రిక ప్రతినిధులు కృష్ణారావు, సునీల్‌కుమార్, తనికెళ్ల సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఏయూలో నూతన సంవత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్రవిశ్వ విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబులు ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్‌కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏయూ అధికారులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో ఏయూ వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. విభాగాల సిబ్బంది అధికారులను కలసి శుభాకంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శోభను ఆంధ్ర విశ్వవిద్యాలయం సంతరించుకుంది. ఉద్యోగులు, అధికారులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన సంవత్సరంలో సానుకూల ఆలోచనలు, సరికొత్త శక్తితో విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అకాంక్ష వ్యక్తం చేశారు.

గీతంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా భారీ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఈ

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం హాస్పిటాలిటీ విభాగం డైరెక్టర్ హేమంత బగ్గ, రూపేష్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కేక్ మిక్సింగ్‌లో అనేక రకాల డ్రైఫ్రూట్‌తో తయారు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యమత్యంతో, స్నేహ భావంతో, ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో గీతం వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, చెఫ్‌లు పాల్గొన్నారు.

మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ వాహనం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా రాష్ట్రంలోనే మొట్ట మొదటగా విశాఖ నగరంలో మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాల (మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ)ను ప్రారంభించినట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖపట్నం వాటర్ సప్లై కంపెనీ 40 లక్షల సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాలను తొలిత డిఎంహెచ్‌ఓకు అప్పగించారు. జీవీఎంసీ తాగునీటి విభాగానికి నిరంతర నిర్వహణ నిమిత్తం అప్పగించగా ఆ మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ వాహనాన్ని కమిషనర్ బంగ్లా వద్ద కమిషనర్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పివి సత్యనారాయణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా వాహనంలో నీటి నాణ్యత పరీక్షలకు సంబంధించిన సాంకేతిక పరికరాలను, ప్రయోగశాలను పరిశీలించారు. ఈ మొబైల్ వాహనంలో శిక్షణ పొందిన ప్రొఫెషనల్ కెమిస్టులు అందుబాటులో ఉంటారన్నారు. వీరు అత్యాధునిక పరికరాల ద్వారా నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషిస్తారన్నారు. కలుషిత నీటి ద్వారా ప్రబలే అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులను అరికట్టడానికి ఈ ముందస్తు పరీక్షలు ఎంతో దోహదపడతాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు పళ్ళమరాజు, ఏడుకొండలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, శ్రీనివాస్, ఇతర జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

పెందుర్తి నూతన జోనల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ నగర అభివృద్ధి దిశగా, జీవీఎంసీ పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వ్యస్తీకరణ చేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలో పెందుర్తి జోనల కార్యాలయాన్ని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి ప్రారంభించారు. నగర మేయర్ మాట్లాడుతూ

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యస్తీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిం దన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హెచ్.శంకరరావు, పెందుర్తి జోనల్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రూ.20కే గోధుమ పిండి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులకు అందిస్తున్న నిత్యావసరాలతోపాటుగా ఈ నెల సంక్రాంతి పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వం కేజీ గోధుమ పిండి 20/-లకే అందిస్తుందని 75వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అన్నారు. 75వ వార్డు పరిధిలోని 333 రేషన్ డిపోలో లబ్ధిదారులకు గోధుమపిండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి శ్రీహరి, కూటమి నాయకులు పులి వెంకట రమణారెడ్డి, నమ్మి అప్పారావు, కిలాన ముసలయ్య, జ్యోతి రెడ్డి, కణితి సన్యాసమ్మ, సరోజినీ, లక్ష్మి, వంశీ, రాజు, ఊరుకుటి అప్పారావు, మొల్లి అప్పారావు, మొల్లి రమణ, సోము నాయుడు, అప్పల నాయుడు, అప్పల రెడ్డి, దొమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక జోన్ జోనల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వ్యస్తీకరణ చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలో గాజువాక జోన్ జోనల్ కార్యాలయాన్ని గాజువాక శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక జోనల్ కమీషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రిలతో కలిసి ప్రారంభించారు. గాజువాక జోన్ జోనల్ కార్యాలయాన్ని గాజువాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించామని తెలిపారు. 20 వార్డులుగా ఉన్న గాజువాక జోన్‌ను 15 వార్డులుగా వ్యవస్థీకరించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమం ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్టాలిన్, గాజువాక జోన్ జోనల్ కమిషనర్ శేషాద్రి, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రాయల్ బాబు, సహాయ వైద్యాధికారి కిరణ్ కుమార్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఐశ్వర్య వేంకటేశ్వర ఆలయ ట్రస్టీస్ ఆధ్వర్యంలో శ్రీవారి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ట్రస్టీస్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాసరావు,వి తాతాజీ, హరనాథ్ రెడ్డి, కృష్ణ, ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి 2
శుక్రవారం 2, జనవరి 2026

ఎమ్మెల్యే వంశీని కలిసిన బీసీ సంఘం నాయకులు

విశాలాంధ్ర- విశాఖపట్నం: విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను 35వ వార్డు జనసేన ఇన్‌చార్జ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాస్‌రావు గురువారం కలుసుకొని ఘనంగా సత్కరించారు. ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ కూటమి నాయకులు, ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ కు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జీవీఎంసీ కమిషనర్ బంగ్లాలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి ,ఎస్ ఎస్ వర్మ, డివి రమణమూర్తి ,ఉన్నతాధికారులు .అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ,పలువురు కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు ,కమిషనర్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ అందరితో కలిసి నూతన సంవత్సర కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిపిఎంసి అద్భుతమైన కార్యక్రమాలైన యోగాంధ్ర 2025, సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ తదితర కార్యక్రమాలకు ప్రధాన పాత్ర పోషించిందని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవీఎంసీ కి మంచి ఘనత లభించిందన్నారు. 2026వ సంవత్సరంలో కూడా ఐ ఎఫ్ ఆర్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలు జరుగుతున్నందున ఆ దిశగా జీవీఎంసీ అధికారులు మరింత చిత్తశుద్ధితో విశాఖ నగర అభివృద్ధి శాఖ సేవలను అందించి జీవీఎంసీకి మరింత పేరు ప్రతిష్టలను సాధించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ నూతన సంవత్సరంలో నగర ప్రజలు, జీవీఎంసీ అధికారులు సిబ్బంది సుఖసంతోషాలతో జీవించాలని అలాగే విశాఖ నగర అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.

విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు పలువురు కార్పొరేటర్లు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం పెందుర్తిలోని తన నివాసంలో పలువురు కార్పొరేటర్లు తోపాటు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, కాంట్రాక్టర్లు, పలువురు పార్టీ నాయకులు తదితరులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ మాట్లాడుతూ 2025లో విశాఖ నగర అభివృద్ధికి , కార్పొరేటర్లు ,జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు విశేష కృషి చేశారని, ఎన్నో మహత్తరమైన కార్యక్రమాలు యోగాంధ్ర 2025, సిఐఐ సమ్మిట్, గిరి ప్రదక్షిణ, చందనోత్సవం, నేవీ డే, జరుపుకున్నామని, 2026లో కూడా విశాఖ నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, ప్రజలకు మంచి సేవలను అందించాలని అలాగే నగర అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

పెందుర్తి: జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు, నియోజకవర్గ ప్రజలు అధికారులు, పార్టీలకతీతంగా రాజకీయనాయకులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ముందుగా అభిమానులు, కార్యకర్తలు నడుమ భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెందుర్తి నియోజకవర్గం ప్రజలు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖాదికారులు, కార్పొరేటర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, వార్డు అధ్యక్షులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ఎన్డిఏ మహాకూటమి నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి రమేష్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన అభిమానులు పలువురు భారీ గజమాలలతో సత్కరించారు. పూల బొకేలు అందజేసి శాలువాలు సత్కరించి అభిమానం చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ 2025 సంవత్సరం పాలనాపరంగా అభివృద్ధి పరంగా గుర్తుండిపోయే ఏడాదిగా ఉంటుందన్నారు.

మండలంలోని రాంపురంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నంరెడ్డి అదీప్ రాజ్‌కు, వైసిపి నాయకులు కార్యకర్తలు పార్టీ ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పెందుర్తి, పరవాడ, సబ్బవరం మండలాల నుండి వందలాదిమంది అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రాంపురం కార్యాలయానికి వచ్చి న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించిన అదీప్ రాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల మేలు జరగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ప్రజల్ని చైతన్యం చేసేవారే జర్నలిస్టులు

పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ

విశాలాంధ్ర - పీఎం పాలెం: జర్నలిజం వృత్తి ఎంతో పవిత్రమైనదని, సేవా రంగానికి సంబంధించినదని పీఎంపాలెం సీఐ గేదెల బాలకృష్ణ అభిప్రాయపడ్డారు. మధురవాడలోని మా మీడియా హబ్‌లో 'స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' మధురవాడ యూనిట్ సభ్యులకు డైరీలు, మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ విచ్చేసి మాట్లాడారు. ఆరోగ్యకరమైన సమాజానికి ప్రజలకు ఉపయోగపడే అనేక అంశాల్ని జర్నలిస్టులు బయట ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ రాము మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సీనియర్ జర్నలిస్టులు సూచించారు. ఆ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యంపై ఎస్సీఆర్డబ్ల్యూఏ దృష్టి సారించిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ సంఘం అనేక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం తరపున అతిథులకు దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

పెందుర్తి వెంకటాద్రి వాసునికి నూనెతో సేవ

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా భాసిల్లుతున్న పెందుర్తి వెంకటాద్రిపై నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని స్వామివారికి నవనీత సేవ నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామానుజాచార్యులు తెలియజేశారు. 27 కిలోల వెన్నతో శ్రీనివాసునికి అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తదితర ప్రముఖులు స్వామివారిని



దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామనుజచార్యులు ఆలయ ప్రాంగణంలో వారికి వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి సేవ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఉదయం 4:30 గంటలకు స్వామివారిని మేల్కొల్పి, హారతి, సేవకాలం, శాత్తుమొరై, తిరుప్పావై పారాయణం, ప్రవచనం, తీర్థ గోష్టి, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ నీలిమ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ హాస్పిటల్ అభివృద్ధికి ప్రవాసాంధ్రుల విరాళం

విశాలాంధ్ర - విశాఖపట్నం: నగరంలోని లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్‌లో నూతన సంవత్సర వేడుకలు లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డి.సూర్య ప్రకాష్ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లయన్స్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి.ఎన్.దుర్గా ప్రసాదరావు అమెరికాలో నివసిస్తున్న తన కుమార్తె ఎన్. పద్మజ తరపున లయన్స్ హాస్పిటల్ అభివృద్ధి కోసం రూ.1,50,000/- విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. మేనేజింగ్ ట్రస్టీ లయన్ ప్రొఫెసర్ వి.ఉమా మహేశ్వరరావు చెక్కును అందుకున్నారు. పద్మజ ఉదార విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ లయన్ ఎం.ఉషా రాజు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ పాత్రో, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ ప్రసాద్, యూరాలజిస్ట్ డాక్టర్ అనురాగ్ జోస్, డెర్మటాలజిస్ట్ డాక్టర్ మాల, డాక్టర్ వెంకటేశ్వర్లు, లయన్ నాయకులు చంద్రశేఖర్, ఉదయ్ శంకర్, రామారావు, దుర్గా ఆనంద్, ఇతర వైద్యులు, లయన్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మధురవాడ జోనల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - కొమ్మాది: మధురవాడ ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకే కూటమి ప్రభుత్వం జీవీఎంసీలో జోన్‌ల సంఖ్య పెంచిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మధురవాడలో జీవీఎంసీ జోన్-2 కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. మధురవాడ జోన్ పరిధిలోకి 5,6,7,8,98 వార్డులు వస్తాయని, నూతన జోనల్ కమిషనర్‌గా ఒమ్మి అయ్యప్పనాయుడు బాధ్యతలు చేపట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, నొడగల అప్పారావు, 5,6,7,8 వార్డుల అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, గరే గురునాథ్, కానూరు అచ్యుతరావు, సీహెచ్ సన్యాసిరావు, జిల్లా నాయకులు దొరబాబు, కార్యదర్శి జానకిరాం, బీసీ డైరెక్టర్లు మామిడి దుర్గారావు, నాగోతి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆనందపురంలో పబ్లిక్ గ్రీవెన్స్

హాజరుకానున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొని ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. కావున మండలంలో నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించాలని తెలిపారు.

అభివృద్ధి దిశగా జోనల్ పునర్వ్యవస్థీకరణ

నార్త్ జోన్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర అభివృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వ్యస్తీకరణ చేయడం జరిగిందని ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం వారు జీవీఎంసీ పరిధిలో మాధవధార వుడా కాలనీలో గల నార్త్ జోనల్ కార్యాలయాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ఇన్చార్జి జోనల్ కమిషనర్ బి. రాము, కార్పొరేటర్లు అల్ల లీలావతి, రెయ్యి వెంకటరమణ, కంటిపాము కామేశ్వరి, పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, జోనల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు జోన్న కార్యాలయంలో గల అన్ని విభాగాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు విష?కుమార్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని. అందులో భాగంగా మాధవదార కూడా కాలనీలో నూతనంగా నార్త్ జోన్ జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్ తో కలిసి ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో ప్రజలు ప్రభుత్వం అందించిన సేవలను వినియోగించుకోవాలని, అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవలను ప్రజలకు అందించేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. నార్త్ జోను నూతనంగా ఏర్పాటు అయినందున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా సచివాలయ కార్యదర్శులు ప్రజలకు తెలియపరచాలని కమిషనర్ ఆదేశించారు. త్వరలో జరగబోయే నార్త్ జోన్ జోనల్ స్థాయి సమీక్షకు, ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు తెలియపరచి నార్త్ జోన్ లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ప్రతిపాదనలకు సంబంధించి నివేదికలను తయారుచేసి సిద్ధంగా ఉంచాలని జోనల్ కమిషనర్ రాముకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ జోనల్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.